


# అభిమాన పాఠకురాలు

నటరాజ్ ముక్కామల

నా గురించి నేనెవరితోనైనా ఏమైనా చెప్పుకోవా లనిపించినప్పుడల్లా నేను కాలేజీలో చదివే రోజుల్నాటి మా తెలుగు లెక్చరర్ గారి మాటలు గుర్తొస్తాయి...

“. . . నేను తెలుగు లెక్చరర్నే అయినా షేక్స్పియర్ మీద అథారిటీననీ, ఒథెల్లో పాత్ర పోషణలో నాకు నేనే సాటిననీ, సానెట్స్‌తో పాటు సీసపద్యాల్ని సునాయాసంగా రాయగల్ననీ, వీణకూడా వాయించగల్ననీ... ఇలా నా గురించి నేనే చెప్పుకు పోతుంటే మీరంతా — ‘పిచ్చివెధవ సొంత డబ్బా రాయుడు!’ అని అనుకోరూ?... అందుకే మన గురించి మనం ఎప్పుడూ చెప్పుకోకూడదు. మన ప్రతిభను ఎదుటివాళ్ళు గుర్తించి పలుగురికీ చెప్తేనే అందం!...”

అందుకే, నేను కథలు రాస్తాననీ, చాలా పోటీల్లో బహుమతులనూ గెల్చుకున్నాననీ, ఏ పత్రికలోనైనా నాదో కథ అచ్చయితే ఆ తరవాతి ఆ పత్రిక నాలుగైదు సంచికల ఉత్తరాల శీర్షిక నిండా ఆ కథను గూర్చిన పొగడ్తలేననీ... నా గురించి నేను చెప్పుకోవాలంటే సందేహిస్తాను.

నా స్నేహితులెవరైనా వాళ్ళ ఫ్రెండ్స్‌కు నన్ను పరిచయం చేసినప్పుడు నేనో రచయితనని కనీసం చూచాయగానైనా వాళ్ళకు చెప్పటం మర్చిపోతే, మాటల్లో నేనే కథల గురించిన టాపిక్‌ను ఎలాగో తీసుకొచ్చి, ఇన్ డైరెక్టుగా నైనా నేనూ రచయితనే నేనని చెప్పుకుంటూండే వాడిని గానీ ఇప్పుడు నా శ్రీమతి ఎదురుగా మాత్రం అలా చెప్పటానికి కొంచెం భయపడ్తాను.

ఏ భార్యకైనా, తన భర్త కథలు రాస్తాడంటే, అదో రకమైన ప్రత్యేకతను ఆపాదిస్తుంది ఆ చుట్టు ప్రక్కల నున్న మహిళా సంఘం. వదినగార్ల మధ్యా, పిన్నిగార్ల మధ్యా ఆమె స్టేటస్ పెరిగి పోతుంది. అది మరింత ఎదగాలని, శ్రీవారు ఎంత అర్ధరాత్రి వరకూ మేల్కొని సిరాబుడ్లను ఖాళీ చేస్తున్నా తనూ నిద్రపోకుండా ఆయన టీ కాఫీల ఏర్పాటును స్వయంగా చూసుకుంటూంటుంది, ఆనందంగా.

కానీ, అసలు అందరి ఆడవాళ్ళలాంటిదీ కాదేమో నని పిస్తూంటుంది నాకు.

“ఏమిటండీ ఆ వెధవ కథల్లోలా ‘అనూ’ . . . ‘వినూ’” అని పిలుస్తూ నా చక్కటి పేరును నాశనంచేసెయ్యకుండా చేస్తున్నారు”... అంటూ విసుక్కుంటుంది నా భార్య అనూరాధ, ఈ ప్రపంచంలో తన పేరొక్కటే అందమైందిగా ఫీలవుతూ.

అనూదృష్టిలో కథలు ఎంత వెధవ్వో వాటిని సృష్టించేవాళ్ళూ అంతే. ఎందుకూ పనికిరాని వాళ్ళూ పరూపైసా సంపాదించటం చేతకాని వాళ్ళూ ఈ రచనా వ్యాసంగాన్ని ఎన్నుకుని, దేశంలో కాయితం కొరతను ఎక్కువ చేస్తున్నారట! నెలకు అయిదొందల జీతం తీసుకొచ్చి ఇంటికి ధారపోస్తున్నా... నేనూ ఒక రచయితనే కాబట్టి నా భార్యదృష్టిలో నేనూ ఓ ఎందుకూ పనికిరాని వాడినే! ఈ కథలు రాసే సమయాన్నీ. కష్టాన్నీ ఆఫీసు పనిలో వినియోగిస్తే తొందరగా ఒక ప్రమోషన్ వస్తుందని... నేనేదైనా రాయటానికి ఉపక్రమించినప్పుడల్లా ... నాకు వినిపించేలా బిగ్గరగానే పణుగు తూంటుంది.

“ఏమండీ!... గాంధీభవన్లో మ్యాజిక్ షోకు వెళ్దామా?” అని కాఫీ కప్పు అందిస్తూ అంది ఒక రోజు సాయంత్రం.

“తరవాత ఎప్పుడైనా వెళ్దాం అనూ!... టీపీ పటి కథల పోటీకి వారంరోజుల్లో కథ రాసి పంపకపోతే మంచి చాన్సు పోతుంది...” అన్నాను, రెండు రోజుల్లో ఎలాగైనా ఒక మంచి కథ రాసి పంపాలన్న దృఢ నిశ్చయంతో కూర్చొన్న నేను.

“హు... ఎప్పుడు ఏదడిగినా ఇదో గొడవ!... ఆ పత్రికల వాళ్ళందరూ మీరు పంపే ఈ చెత్తంతటినీ కట్ట కట్టి తిరిగి పంపించటం ప్రారంభించే వరకూ నేను సరదాలకూ, షికార్లకూ నోచుకోను!... రచయిత భార్యగా కన్నా ఒక చదువు రాని వాడి పెళ్ళాంగా బ్రతకటం ఎంతో హాయిగా ఉంటుంది!” అంటూ రుసరుస లాడుతూ అలక పాన్పును అలంకరించింది.

ఆ వేళింక ఆమె చేత ఆ పాన్పును ఖాళీ చేయిం చకపోతే కనీసం వారం రోజుల పాటు ఇల్లు ఒ పార్ల మెంటుగా తయారవుతుంది. దాన్ని నేను భరించలేను.

ఆ తరవాత కథ రాసి పంపే మూడ్ రాలేదు. పోటీలో నెగ్గిన కథల్ని చదివింతరవాత, నా కథ రాసి పంపి ఉంటే ఫస్ట్ ప్రైజ్ నాకు తప్పకుండా కుండా వచ్చిఉండేదని చాలా బాధ పడ్డాను.

నా రచనా వ్యాసంగానికి, పేరు ప్రఖ్యాతులకూ ఇలా ఏదో విధంగా అనూ అంతరాయం కలిగి స్తూందనటానికి ఇది ఒక ఉదాహరణమాత్రమే.

ఇంట్లో కథలు రాసే ప్రశాంత వాతావరణం లోపించిందని, రాయాలన్న ఆలోచన కలిగినప్పు డల్లా ఏ పార్కులో కూర్చునో... ఒక్కొక్కప్పుడు ఆఫీసులోనే కథల్ని రాసేస్తుంటాను.

మా ఆఫీసులో నాకో ప్రత్యేకత ఉంది, రచ యితగా.

కథలంటేనూ, అందునా ప్రేమకథ లంటేనూ

చెవులు కోసుకునే మా సూపరింటెండెంట్ గారు నేను ఆఫీసులోనే సిగరెట్టు వెలిగించి ఏదయినా ఆలోచిస్తూంటే, "ప్లాట్ గురించి ఆలోచిస్తున్నాడేమోనాళే పాపం" అని సరిపెట్టుకుంటూ, నేను సిగరెట్‌ను ఆర్పి పారేసిన తరవాత తనసీటు దగ్గరకు పిలిచి,

"ఏమోయ్ రాజా!... వాలుస్త్రైదు వారాల నుంచీ నీ కథ ఎక్కడా కనిపించటం లేదు... నా మిసెస్ కూడా అడుగుతూంది. ప్లాట్స్ ఏమీ దొరకటం లేదేమిటి?..." అంటూ నా కష్టసుఖాల్ని తెలుసుకుంటూన్నప్పుడు.

'ప్లాట్స్ దొరక్కేం సార్?... కానీ ఖరీదు చాలా పెరిగిపోయింది. వూరికి ఇరవై మైళ్ళ దూరంలో కూడా గజం వలబై రూపాయలు' అని చెప్పాలనుకుంటాను గానీ జోక్స్ విని రిసీవ్ చేసుకునే స్పోర్టివ్‌నెస్ లేని ముసలాయన ఉగ్రరూపం దాలుస్తాడేమోనన్న భయం నా నోటిని కట్టేస్తుంది.

ఒసారిలాగే, ఆఫీసరూ... సబార్డినేటూ అన్న తేడాలు ఆఫీసులో పని చేసే వాళ్ళ మధ్య ఉండ కూడదనీ, గుమాస్తాలైనా... ఏదైనా కావాలనుకుంటే అనను పిచ్చుగా అడగొచ్చనీ ఉపన్యాసం ఇస్తూండగా ఇ–2 సెక్షన్ రాంబాబు ఆయన్ని "అగ్గిపెట్టె ఒసారి ఇస్తారా" అని అడిగినప్పుడు... ఆయనకు వచ్చిన కోపం సర్వీసులో తనెప్పుడూ మర్చిపోలేడు రాంబాబు.

అప్పటి నుంచీ సాధ్యమైనంత వరకూ నేను ఆయన చెప్పే మాటల్ని ఎంతో శ్రద్ధగా వింటూన్నట్టూ, ఆయన అభిప్రాయాలను చాలా గౌరవిస్తున్నట్టూ ప్రవర్తిస్తూ నా ఫెయిర్ కాపీయింగ్ పనిని ఆఫీసులోనే ముగిస్తుంటాను.

ఇలా... నా కో ఇల్లూ— ఇల్లాలూ ఉండి కూడా ఇంట్లో కథలు రాసుకునే అదృష్టం లేని ఆఫీసు రైటర్నీ, పార్కు రైటర్నీ అయిపోయాను.

ఇంట్లో కూర్చుందామంటే భార్య పోరూ, రోడ్డు మీద పడితే మూడ్ రాని బోరూ... ఈ రెండింటి మధ్యా నలిగిపోతూ,,, అవస్థపడుతూ, మనశ్శాంతి లేకుండా రాసే కథలు పాఠకులను ఎంత వరకూ సంతృప్తి పరుస్తున్నాయో, నేను నా రచనలకు ఎంతవరకూ న్యాయం చేకూరుస్తున్నానో వూహించటం కష్టం.

ఏదో ఉద్యోగం ఇంటర్వ్యూ కోసమని మా బావమరిది ఒకసారి ఇక్కడికొస్తే —

"మీ అక్కయ్యకు కథలన్నా, రచయితలన్నా ఇంత ఎలర్జీ ఎందుకోయ్?" అనడిగాను, అమె అసలిలా ప్రవర్తించటానికి వెనక ఒక కథలాంటిది ఏదైనా ఉన్నదేమోనన్న అనుమానంతో.

ఏదో ఒక బలమైన కారణం లేనిదే తనిలా ప్రవర్తించదన్న ఆలోచన నాకు చాలా సార్లొచ్చినా దాని గురించి తెలుసుకునే అవకాశం రాలేదింత వరకూ.

"అక్కయ్య కదో సెంటిమెంట్ బావగారూ!..

వాళ్ళ క్లాస్‌మేట్‌కూ, ఒక మంచి కథలు రాసే అతనికీ పెళ్ళయింది. తన భర్త ప్రతిభ గురించి ఆ అమ్మాయి ఎంతో గొప్పగా చెప్తూండేది కూడాను...

మనం పెద్దవాళ్ళం అయినకొద్దీ మనకు కావలసిన విషయం, జ్ఞానం ఏదో ఒక పుస్తకంలో దొరికి తీరుతుంది. వెతుక్కోవాలి, అంతే!

—జార్జి మాక్డొనాల్డ్

---

అతని కథలూ, కల్పనలూ అంటే ప్రాణం ఇచ్చే ఒక అమ్మాయి అతనికి లెక్కలేనన్ని ఎన్నో ఉత్తరాలు రాస్తూండేది. వై అలా మొదలైన పరిచయం వాళ్ళిద్దరి మధ్యా ప్రేమగా మారింది...

అతను భార్యనూ ఎంతో ప్రేమగా చూసుకునే వాడు. ఆమెకు ఎలాంటి లోటూ చేసేవాడు కాదు. అయినా ఆడది తన భర్త మరో స్త్రీ వ్యామోహంలో పడ్డాడంటే ఎలా సహించ గలదు?...

ఆ అమ్మాయి రోజూ అక్కయ్య దగ్గర కొచ్చి,

'నాకు అన్యాయం జరిగింది అనూ!... నేనీ షాకాన్ని భరించలేను!...' అంటూ ఎప్పుడూ ఏడుస్తూండేది...

మరి వాళ్ళిద్దరూ ఇప్పుడెలా ఉన్నారో నాకు తెలీదు కానీ అప్పటి నుంచీ అక్కయ్యకు కథలురాసే వాళ్ళన్నా, వాటిని చదివేవాళ్ళన్నా కూడా ఒళ్ళు మంట!" అంటూ నా చిక్కు సమస్యను ఎంతో తేలిగ్గా విడదీశాడు అనూ తమ్ముడు.

అది మనసులో పెట్టుకొని, నేను వాళ్ళ స్నేహితురాలి భర్తలాంటి వాడిని కాదని ఇన్‌డైరెక్టుగా అవకాశం వచ్చినప్పుడల్లా చెప్తూనే ఉన్నాను అనూతో.

"ఈ ఉత్తరాలు శీర్షిక దండగనలు...' ఎవో,

"పత్రికల్లో కథలు చదివినవాళ్ళు అంతటితో ఆనందించి వూరుకోక వాళ్ళకు ఇంకేమీ పనిలేనట్టు ఆ రచయితల్ని పొగుడుతూ ఇంత పొడుగువ ఉత్తరాలు రాస్తే వాటిని చదివే ఓపిక ఎవరికుంది?...' అనో

లేదా,

'పత్రికల వాళ్ళు రచయితల అడ్రసులు పాఠకులకు ఇవ్వకూడదు' అనో తన ముందు ఉత్తరాల గురించి ఎంత చికాకు ప్రదర్శించినా లాభంలేకపోయింది.

నేను రాయగలనవే కానీ వటించలేనోనని సరిపెట్టుకున్నాను.

ఎలాగైనా రచయితలపైన అనూ పెంచుకున్న దురభిప్రాయాన్ని తన నుండి దూరం చేయాలనీ, నా రచనా వ్యాసంగానికి ఎలాంటి ఆటంకమూ కలగకుండా ఉండేందుకు ఒక శాశ్వతమైన ఉపాయాన్ని కనిపెట్టాలనీ నా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాను.

మా ఆఫీసులో డి—త్రీ సెక్షన్ క్లర్కు కామేశ్వరికి కథలు రాయాలని ఎంతో ఉబలాటం. కానీ సొంతం రాయలేదు. అప్పుడప్పుడేవో రాసి తీసుకొచ్చి—

"ఇది కొంచెం దిద్దిపెట్టండి రాజా గారూ!" అంటూ నాకు ఇస్తూంటుంది.

ఒక పేజీ చదివే సరికి అదేదో తెలుగు సినిమా చూసినంత తలనొప్పి వస్తుంది.

కాసేపయాక,

"ఎలా ఉంది, రాజాగారూ?..." అంటూ అదేదో అప్పుడే అచ్చయిపోవాలన్నట్టు పరుగెత్తుకుంటూ వస్తుంది.

"కొత్తవారు కనుక ఇంతకన్నా బాగా రాయలేరు!... ఏదైనా పత్రిక్కి పంపించండి. వర్ధమాన రచయిత(త్రు)లను ప్రోత్సహిస్తున్న పత్రికలు చాలా వస్తున్నాయి..." అంటూ దాన్ని తిరిగి ఇచ్చేస్తూంటే నాకు 'పాపం' అనిపిస్తూంటుంది.

కానీ, నేను అంతకన్నా ఇంకే సహాయమూ చేయలేను. కొత్తవాళ్ళను ప్రోత్సహించాలని నాకూ ఉంది. కానీ ఆమె రాసిన దాన్ని దిద్దిపెట్టడంకన్నా ఒ కథ రాసి ఆమే పేర్నే పంపించటం తేలిక!

ఆ కథల్ని మామూలుగా పోస్ట్‌చేస్తే, ఆ కవరు ఎవరి చేతి కన్నా దొరికి, వాళ్ళు ఆ కథను తమ పేరు మీద మళ్ళీ దేనికైనా పంపించుకుంటారేమోనన్న భయంలో పాపం ప్రతికథనూ 'రిజిస్టర్డ్ పోస్ట్' లో 'ఎక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ' తో పంపిస్తూ ఉంటుంది. పోస్టల్ డిపార్ట్‌మెంటుకి నష్టమెందుకొస్తుంది?... వాళ్ళు అలా అనటం కేవలం రేట్లు పెంచటం కోసమేనేమో!...

"రాజు గారూ! ఈవాళ సాయంత్రం మీరు ఫ్రీగా ఉంటే అలా హుస్సేన్ సాగర్ వైపు వెళ్దామా?..."

"...అలా పబ్లిక్ గార్డెన్స్‌లోకి వెళ్దామా?" అంటూ వారంలో కనీసం రెండు సార్లయినా నా ప్రాణం తీస్తూంటుంది...కామేశ్వరి.

పాపం ప్రతిసారీ,

"సారీ, నా కీవేళ పనుందండీ" అంటూ తనను నిరాశపర్చడం నాకే బాధ కలిగించి, ఆరోజు—

"సరే" అన్నాను.

ఉదయం వర్షం కురుస్తుండడం వల్ల బురదగా ఉంటుందని క్రింద పార్కులోకి వెళ్ళకుండా టాంకుబండు మీదనే ఒక ఖాళీ బెంచీమీద కూర్చున్నాం.

"రాజు గారూ! నా మనసులో ఒక నవలకు పనికొచ్చే థీమ్ ఎన్నాళ్ళగానో మెదులుతూందండీ! మీ కథలెన్నో చదివాక, ఇలాంటి ఐడియాను మీరు మాత్రమే బాగా డెవలప్ చేయగలరన్న నమ్మకం కలిగింది నాకు. మీతో చెప్పి రాయించాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నాను..." అంటూ నన్ను తన దర్బారులో సంవత్సరానికి వన్ని వేల వరహాలిచ్చి పోషిస్తూ, తన ఖ్యాతికై నా చేత రాయించే మహారాణిలా, ఒక డెనిస్ రాబిన్స్ నవలను సంక్షిప్తంగా తెలుగులోకి అనువదించి చెప్పింది.

"ఇది ఫలానా దాని కాపీ' అని మొహంమీద మొడితే ఏడుస్తుందని

"చాలా పవర్‌ఫుల్ థీమండీ!... అంత గొప్ప ఐడియాను నవలగా మలిచి, అంతటి చక్కని కథకు న్యాయం చేకూర్చే శక్తి నాలో లేదు..." అంటూ క్షమార్పణ చెప్పుకున్నాను.

"అఫ్‌కోర్సు!... కానీ ప్రయత్నిస్తే నష్టం లేదు

కదా!..." ప్రోత్సహిస్తున్నట్లుగా అంది, తన ఐడియానూ నే నంత కాంప్లిమెంట్ చేసినందుకు ఎంతో గర్వపడుతూ.

అప్పటికే బాగా చీకటి పడిపోయింది... సిటీ అంతా దీపాలతో, ఆ రాత్రిని స్వాగతానికి సిద్ధపడుతూంది, అందాన్ని అలంకరించుకుంటూ.

"అలాగే తప్పకుండా ప్రయత్నిస్తాను..." అంటూ.

"ఇక వెళ్దామా?..." అన్నట్లు లేచి నిల్చొన్నాను ఇంకా సేపుంటే తను మళ్ళీ ఇంకేం ప్రమాదం తెచ్చి పెడుతుందోనన్న భయంతో.

మా ఇంటి పక్కాయన ఆఫీసు నించి ఇంటి కెళ్తూ నన్నూ, కామేశ్వరినీ అక్కడ చూశాడని నాకు తెలీదు.

ఆ రాత్రి గుమ్మంలో అడుగుపెట్టేసరికి పెద్ద రభస!

"మీరు ఇలాంటి వారని నేను ఊహించనైనా లేదు!... మాటల్లో, నా దగ్గర వలపులంతా వలక బోస్తున్నట్లు నటిస్తూ, పరో వయ్యారితో ఇలా ఊరు తిరుగుతూంటే నా నెత్తురు భగ భగా మండిపోతూంది..."

'నవంతుల భార్యననిపించుకున్నావు అనా..' తన మాటలు తిరిగి మారి పొగడాలనిపించింది కానీ అలా మాట్లాడటానికి అది సమయం సందర్భం కాదని, శాంతిని కాంక్షించే . పాటించటం వల్ల కాక... అలా పొగడటాన్ని క్షేమకరమైన సమయానికి పోస్ట్ పోన్ చేశాను.

"చూడు అనూ! మనిద్దరికీ పెళ్ళయి చూడే ళ్ళయినా కాలేదు... ఇ పోనీ, ఖాళీగా పిల్లా లేరు! అంతలోనే నీ మీద నాకు ప్రేమ తగ్గి పోయిందనీ, ఏలాగా తగ్గిపోతుందనీ అన్నావేలా." అని నేను చెప్పేది పూర్తి కాకుండానే,

"అంటే?... ఇంకో నాలుగైదేళ్ళ తరువాతా, ఒకళ్ళిద్దరు పిల్లలు పుట్టిన తరవాతే మరొకత అని దానితో కులుకుతారన్నమాట!..." అంటూ అంటూ కొన్ని అనూ కోపంతో వణికిపోతూంది.

అలా శరీరంలోని నరాలన్నింటినీ అంత శ్రమ పెట్టటం ఆరోగ్యానికి మంచిది కాదని ఆ సమయంలో చెప్తే ఇంకేమైనా ఉందా?

"నేను చెప్పాలనుకొనేది నువ్వు పూర్తిగా చెప్పనీ కుండానే, నువ్వు వినకుండానే... ఇలా పైరాదె పడిపోతూ తప్పు అపార్థం చేసుకుంటున్నావు అనూ!..." అని నచ్చచెప్పబోయాను ఎంతో నునుపుగా.

"అవును! సుబ్బారావుగారు అన్నీ అలాంటి చెప్తే విని మిమ్మల్ని నిజమేనా అని అడిగితే 'అపార్థం'... అడక్కపోతే 'అనర్థం'!..."

పక్కింటి ఈ పెద్ద మనిషికి సత్కారం! కాకి, కపటం లక్షణాల్లో ప్రథమాణం కొట్టేటటువంటివైనా ఆ కప్పుబోర్డును తీసి జేబులో పెట్టుకోకూడదూ? అంటావా, అన శీ సాయంత్రం వేళల్లో... సిటీ బస్‌లో ఫుట్‌బోర్డు మీద ఓ పాదం మోపి పక్క మన్న కిటికీ ఊచలపై గా పట్టుకొని వేళ్ళాడటానికే స్థలం దొరకదు!... ఈయనికి ఆ విండో సీటెలా దొరికిందో మా ఇద్దరినీ గుర్తుపట్టటానికి చూడటానికి?

"అది కాదు అనూ!... ఓ నవల గురించి...",

"అవునవును! నాకు తెలుసు... ఈ కథలూ, నవలలే ఎన్నో కాపురాల్ని కూలదోస్తాయనీ, ఈ సంసారం వింటుండాలంటే మీరింకా అవకతవకలన్నీ మానేయాలనీ మీ చెవిలో ఇల్లు కట్టుకొని చెప్తున్నాను ఇన్నాళ్ళ నుంచీ. కానీ ఏం లాభం? ఇక అంతా అయి పోయింది!... నా జీవితం నాశనమైపోయింది!.. అసలు మీకు ఈ కథలు రాసే జబ్బుందని పెళ్ళికి ముందే తెలిసుంటే మీరే పదివేలు ఎదురు కట్నం ఇచ్చి నన్ను చేసుకుంటానని వచ్చినా... నేను చచ్చినా ఒప్పుకునేదాన్ని కాదు!..."

నా కట్నం నిషేధించబడింది!... కన్యాశుల్కం?

"అయినా, కథలు రాసే వాళ్ళందరికీ పక్కన అరడజను సిగరెట్టు పెట్లూ, ఓ ఫ్లాస్కు నిండా కాఫీ, వాటినందిస్తూ ఓ అరాయి పడుచుపిల్లా... ఇవన్నీ ఉంటేనే గానీ రాసే కథ సాగదా ఏమిటి?... ఈ లక్షణాలన్నీ కొంపలు ముంచేవే!... అందుకే మీరు కథలు రాయటాన్ని పూర్తిగా మానేయమంటున్నది..." అని అంటూ దండకం చదువుతూనే నిటలాక్ష్య నాంత్రికురాలిలా వంటింట్లోకి దూరి మాయమైపోయింది పడపగా.

స్టౌ మీద కూరవేపుడు మాడుతూన్నదన్న వాసన అనూ సెన్సిటివ్ ముక్కుకు తగిలుండక పోతే, ఆ వాగ్ధాటికి అంత తొందర్లో బ్రేకులు పడుండేవి కావు.

అప్‌కోర్స్, అది ఆ రాత్రికి 'విశ్రాంతి' సమయం మాత్రమే!


## పాస్ గ్యారంటీ

ఏ విద్యార్హత లేకపోయినను (డైరెక్టు) ఆంధ్రా యూనివర్సిటీ B.A., B.Com. ప్యాస్ కావచ్చును. ఫెయిల్ అయిన ఫీజు వాపసు చెయ్యబడును. 1978, 1979 మా పరీక్షా ఫలితాలు 100 శాతం.

పోస్టలు/నోటలు కోచింగ్ కలదు.

వివరములకు రూ. 3/— ఎం. ఒ. చేయండి.

**విజయా ట్యుటోరియల్ కాలేజి**

గూడూరు (నెల్లూరు జిల్లా)

## వాయువు లేహ్యం

మలబద్ధకం పోగొట్టును. అనేక వాయువులను ప్రత్తి వలె ఎగరగొట్టును. ఆకలి లేక మందమై రొమ్ము నొప్పి ఉన్నవాయువు అధికమై మలం గట్టిపడి గాలి బయట రాలేక అపాన వాయువు పై కెక్కుట వలన శరీరమును రెండు ప్రక్కలను రొమ్మున, వీపున రఘుక్కుని కుట్టే వాయువు బాధలను పోగొట్టి మిగతా వాయువులను నివారించును. పథ్యములేదు. పెద్దటిన్ 1 టికి రూ. 15—00. చిన్న టిన్ 1 టికి రూ. 11—00. పోస్టేజి అదనం. వి. పి. పి. కలదు. కావలసిన వ్రాయండి.

**SARAVANA MEDICAL HALL (WAP)**
**Post Box No. 109**
**453 - Main Road, Salem - 636 001.**

# Radio T. V. Audio

6-months 6 hours daily from 11 a.m.—5 p.m.

# Refrigeration-Airconditioning

6 months - 11 a.m.—5 p.m. 16 NOV

**SCOOTERS & AUTOS** 14 Weeks

Earn Handsomely. Knowledge of Science not essential. Only professionally sound Technicians can venture into starting independently a Servicing Station or take up a rewarding career

**Datamatics corporation**
Liberty Bldgs., Bashirbagh, Hyd. 29.

కొనుక్కునే సౌందర్యం,

"చూడండి!... నేను చివరిసారిగా చెప్తున్నాను. మీరు ఈ కథలు రాయటాన్నైనా మానేయాలి... లేదా నన్నైనా మర్చిపోవాలి! నా కన్నా మీకు ఈ పిచ్చిరాతలే ముఖ్యమనుకుంటే నే నిక్కడ మరో క్షణం కూడా ఉండను!..." అంటూ ఫైనల్ అల్టిమేటమ్ ఇస్తూ, ఉక్కు పోస్తున్నా... రగ్గులో ముడుచుకు పోయింది అనూ.

పొద్దున్న లేస్తూనే బెడ్ కాఫీని తెమ్మని అరుద్దా మనుకుంటూ పక్కకు చూస్తే పొగలు కక్కుతూన్న కాఫీ కప్పు టేబుల్ మీద కను పించింది.

రేడియోలో 'పాడి—పంటలు' కార్యక్రమం బిగ్గరగా వినిపిస్తూంది!... శ్రీమతి అలక ఇంకా తారస్థాయిలోనే ఉండవ్వమాట!

ఎటువంటి పరిస్థితులోన్నైనా నేను కథలు రాయటం మానేయలేను... అలాని, అనూను దూరం చేసుకోలేను.

ఆఫీసులో కూర్చున్నానే గాని నాకేమీ తోచటం లేదు. ఈ సమస్యకు పరిష్కార మార్గం ఏమిటో అంతు పట్టటం లేదు.

లంచవర్‌లో నేను ఏమీ తినకుండా అలా సీరియస్‌గా 'ఆలోచిస్తూ' కూర్చోవటంచూసినట్లుంది కామేశ్వరి — తన టిఫెన్ బాక్సుతో తీసుకొని నా దగ్గరకొస్తూ.

"ఏం రాజా గారు! అలా ఉన్నారు?...వంట్లో బాగో లేదా?" అనడిగింది

"ఇంట్లో బాగాలేదు!" పరధ్యానంగా సమాధాన మిచ్చాను.

"ఏం? ఏమైనా అభిప్రాయభేదాలా?"

ఇన్నాళ్ళూ నా బాధ ఎవరికీ తెలీదు. అందుకే ఇప్పటిదాకా ఎవరికీ చెప్పదల్చుకోలేదు. ఈ సమస్యను నా అంతట నేనే పరిష్కరించుకోవలసిందే!

కానీ, ఇరుకున పడ్డాను కాబట్టి, నేనేదో అనాలు చెప్పేవరకూ కామేశ్వరి నన్ను వదలదు.

"మా ఆవిడకు నేను కథలు రాయటం ఇష్టం లేదు..." అన్నాను.

"ఓస్, అంతేకదా!... పోనీ రాయటం మానే యండి!... మీరలా మానేస్తే మీ పాఠకులకు ఆ కొరత నేను తీరుస్తాను..." అంటూ నవ్వింది.

నాకు నవ్వు మండిపోతూంది ఆ నవ్వును చూస్తూంటే.

"తీసుకోండి..." అంటూ రెండు చపాతీలు తన మూతలో పెట్టి నాకు నా వైపు తోసింది కామేశ్వరి.

నాకు ఏమీ తినాలనిపించటం లేదు.

"లేదండీ! నాకు ఏమీ తినాలనే మూడ్ లేదు..." అన్నాను.

"కథలురాయటానికేమూడ్‌కావాలనేకాని,... చపాతీలు తింటానికెందుకండీ. మూడ్ అవసరమని నాకు ఇన్నాళ్ళు తెలీదు..." అలాగే నవ్వుతూ నవన్నా తిన మని బలవంతం చేసింది నేను 'వద్దే' అనే వరకూ.

ఆ సాయంత్రం మర్నాడంతా... నేనూ, అనూ ఒక్క వాక్యం పలకరించుకోలేదు కూడా.

మూడోరోజు సాయంత్రం ఇంట్లో అడుగు పెట్టేసరికి అందంగా అలంకరించుకొని, నా రాక కోసమే ఎదురు చూస్తున్నట్లున్న అనూను చూస్తుంటే నన్ను నేను నమ్మలేనట్లుగా ఉంది. ఆ ఆశ్చర్యాన్ని నాలోనే అణచుకుంటూ లోపలి గదిలో కెళ్ళాను.

అది మా పడక గదేనా అన్న అనుమానం కలి గింది.

మంచానికి పక్కగా ఉన్న టేబుల్ అందంగా అలంకరించబడి ఉంది. అటకమీద బూజు పట్టి పడున్న మా పెళ్ళినాటి బహుమతుల్లో ఒకటైన టేబుల్ లైటు తళతళా మెరుస్తూంది. నా కథలు అచ్చయిన పత్రికలన్నీ తేదీల వారీగా అమర్చబడి ఉన్నాయి. వాటి పక్కన తెల్లకాయితాల ఫోల్డరూ, మా బావమరిది ఇచ్చిన పైలటు పెన్నూ!

ఫోల్డరు మీద రెండు కవర్లు!...

ఒకటి... నేను ఆ మధ్య పంపిన ఓ కథ ప్రచురణకు అంగీకరించబడినట్లుగా ఆ పత్రిక వారి నుంచి వచ్చిన ఉత్తరం.

రెండోది... 'ఫ్రమ్— సుజాత'

ఈ సుజాతెవరో నాకు తెలీదు. అను ఫ్రెండ్ ఎవరైనానేమో!...

కానీ అడ్రసూ నాదే!... కవరు విప్పి ఉంది.

లోపలి గులాబీ రంగు కాయితం మీద ముద్దొచ్చే అక్షరాలు....

"నా ప్రియమైన అభిమానమైన రాజా గారికి నమస్కారములు. లక్షలాది ఆంధ్ర పాఠకులలో నేనూ మీ దృష్టిలో ఒకదాన్ని. కానీ వేలాది ఆంధ్ర రచయితల్లో మీరు మాత్రం నా దృష్టిలో 'ఒకరు' కారు. నా హృదయంలో మీకొక ప్రత్యేక స్థానం ఉంది.

ఎంత విమర్శనాత్మకంగా చదివినా, మీకథల్లో ఓ తప్పును గాని, అసహజతను కానీ పట్టుకోలేక పోతున్నాను. జీవితాన్ని కథల రూపంలో ఇంత అందంగా చిత్రించటం మీకో వరమనుకుంటాను.

రెండు మూడు వారాల పాటు మీ కథ ఏ పత్రికలోనైనా కనుపించకపోతే మీ కథల కోసం. వేయి కళ్ళతో ఎదురుచూసే నాకూ... నాలాంటి వాళ్ళెందరికో పిచ్చెక్కినట్లు ఉంటుంది. మీ అభి మాన పాఠకుల్ని ఇలా పిచ్చాసుపత్రుల పాలుచేయ టం మీకు న్యాయమా?...

మీరు ఎప్పుడూ రాస్తూండాలనే నా ఆకాంక్ష!

ఇంతకుముందోసారి కథల పోటీలో మీరు గెల్చుకున్న బహుమతి కథతో పాటు మీ వివ రాలనూ తెలుసుకున్నాను!...

అనూరాధగారు ఎంత అదృష్టవంతురాలో తల్చుకుంటే ఈర్ష్యగా ఉంది. మీరు రాసే ప్రతి కథలోనూ, అవి మీకు తెచ్చిపెడుతూన్న ఖ్యాతి లోనూ సగభాగం ఆవిడ అనేదేనేమో అనుకుంటాను, నిజం చెప్పాలంటే మీ రచనలకు ఆమే ప్రేరే పణ అని నా నమ్మకం! అందుకే, మీ శ్రీమతికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేయమని కోరుతున్నాను.

అనుక్షణమూ మీ చెంత నుండి మీ అవ సరాలను తీరుస్తూ... మీరు రాసికాసి అలసి పోయినప్పుడు మీ సేవ చేస్తూ, మిమ్మల్ని వన్ యుతగా ఆంధ్ర పాఠక లోకానికి అర్పిస్తూన్న ఆమె త్యాగశీలాన్ని నేను ఏమని పొగడాలి?..

మీ ఇద్దరి జంటా జీవితాంతం కలాగే హాయిగా నవ్వుతూ ఆ ఆనందం నుండి వెలువడే మీ రచనల ద్వారా ఈ పాఠకుల్ని ఆహ్లాదపరుస్తా రని ఆశిస్తున్నాను!

అనూరాధ గారికీ, మీకు భగవంతుడు సర్వదా సుఖసంతోషాలను ప్రసాదించాలని హృదయ పూర్వకంగా కోరుకుంటూ.

మీ అభిమాన పాఠకురాలు,

సుజాత."

సుజాత!... ఎవరో కానీ నా పాలిట దేవత!

అనూలోని ఈ మార్పుకు కారణమైన ఈ ఉత్తరం మామూలు ఉత్తరం కాదు...దైవ సందేశం!

'నేనేం చేసివి మీ పాఠకురాలు లక్ష్మింద గారి విన్నున్నారు?... తల్చుకుంటే సిగ్గేస్తుంది.' అంటూ కాఫీ కప్పులు నా చేతి కందిస్తూ నా ఒత్తయిన జుట్టులోకి తన సన్నటి పొడుగాటి వేళ్ళను దూర్చి నా క్రాపునంతా ప్రేమగా చెల్లాచెదురు చేసింది.

మర్నాడు ఆఫీసులో నా ఆనందాన్ని చూసిన కామేశ్వరి నవ్వు పూలుకుండే కానీ చాలా రోజుల వరకూ తనే 'సుజాత' అనీ ఆ ఉత్తరం వాళ్ళ పెళ్లికిచేత రాయించిందని తన గురించి తను చెప్పుకోలేదు, *

